www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 5 ఫిబ్రవరి 2023
5
తిరుపతి

ఉత్సాహంగా టీటీడీ ఉద్యోగుల క్రీడా పోటీలు

తిరుపతి సిటీ : తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలోని ఉద్యోగుల రిక్రియేషన్ హాల్లో శనివారం ఉద్యోగుల క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి.క్యారమ్స్‌లో రాజేశ్వరి విజయం సాధించగా శశికళ రన్నరప్‌గా నిలిచారు. 45 ఏళ్లు పైబడిన మహిళల డబుల్స్ పోటీల్లో సుధా రాణి, రాజేశ్వరి జట్టు గెలుపొందగా, డా.నిర్మల, డా. వసుధ జట్టు రన్నరప్‌గా నిలిచింది. చెస్‌లో సాహిత్య గెలుపొందగా కల్పన రన్నరప్‌గా నిలిచారు.

బాబు అంటే బ్రాండ్... జగన్ అంటే జైలు..!

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'బాబుతో పోటీపడి తిరుమల కొండ ఎక్కే దమ్ము జగన్మోహన్‌రెడ్డికి ఉందా? ఎవరు యువకుడో, ఎవరు ముసలోడో తెలిసిపోద్ది.. పరదాలు కట్టుకుని వెళ్లే నీకు, నిత్యం ప్రజల్లో తిరిగే నాకు పోలికా' అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తొమ్మిదోరోజు 'యువగళం' పాదయాత్ర పూతలపట్టు నియోజకవర్గంలోకి వజ్రాలపల్లి విడిది కేంద్రం నుంచి 8 గంటలకు ప్రారంభించారు. 10.15 గంటలకు వంకమిట్టలో మామిడి రైతులతో సమావేశమయ్యారు. 11.10 గంటలకు సదకుప్పంలో దళితులతో సమావేశమయ్యారు. మధ్యాహ్నం 12.05 గంటలకు గొల్లపల్లిలోని వడ్డెర సామాజికవర్గంతో ముఖాముఖి నిర్వహించారు. 1.40 నిమిషాలకు కొండ్రాజుకాల్వ వద్ద భోజనం చేశారు. 3 గంటలకు అదే ప్రాంతంలో మహిళలతో సమావేశమయ్యారు. 4.50 గంటలకు తడకర గ్రామస్తులతో మాటామంతి జరిపారు. రాత్రి 7.15 గంటలకు తవణంపల్లి విడిదికేంద్రంలో బస చేశారు. బీసీ సామాజికవర్గం ప్రతినిధులతో భేటీ అయిన నారా లోకేష్ మాట్లాడుతూ ఈడిగలకు ఎటువంటి ఆర్థిక సాయం అందించలేదన్నారు. కల్తీ మద్యం అమ్మకం కోసం జగన్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులను వేధిస్తోందన్నారు. మద్యం షాపుల్లో 25 శాతం కల్లుగీత కార్మికులకు కేటాయించాలన్నారు. 45 ఏళ్లకే బీసీ మహిళలకు పింఛన్ ఇస్తానని జగన్ మోసం చేశాడన్నారు. కుర్చీలేని కార్పొరేషన్ ఇచ్చిందే తప్ప ఒక్క గొర్రెపిల్లను ఇవ్వలేదన్నారు. బీసీలకే నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది టిడిపి పాలనలోనేనని అన్నారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన జగన్మోహన్‌రెడ్డి ఒక్క బీసీకైనా ఒక్క లోన్ అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు 10 శాతం తగ్గించి 16,500 మందిని జగన్ పదవులకు బీసీలను దూరం చేశారన్నారు. విదేశీ విద్యా పథకం రద్దు చేసి బీసీలను మోసం చేశారన్నారు.

'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్

'అధికార' కుమ్ములాట..!

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రజా'దృష్టి'

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముఠా కుమ్ములాట తారాస్థాయికి చేరింది. మొన్నటివరకూ అంతర్గతంగా విభేదాలు నడిచాయి. అయితే ఆధిపత్యపోరు ఇటీవల బహిర్గతమై 'నువ్వా..నేనా' అనే స్థాయికి వెళ్లింది. దీంతో వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డికి ఈ ముఠా కుమ్ములాట తలనొప్పిగా మారింది. కరవమంటే కప్పకు కోపం.. వదలమంటే పాముకు కోపం' అన్న చందంగా తయారయ్యింది. గత మూడున్నరేళ్లుగా ఆర్‌కె రోజా, పెద్దిరెడ్డి, నారాయణస్వామి వర్సెస్‌గా జిల్లాలో గ్రూప్ రాజకీయం నడిచింది. తాజాగా వెంకటగిరి నియోజకవర్గంలో ఆనం రాంనారాయణరెడ్డి మంత్రి పదవి ఇవ్వలేదన్న కోపంతో లోలోన పార్టీ తప్పిదాలను కార్యకర్తలకు చెప్పేవారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు వేదికగా రెండు గ్రూపులుగా విడిపోయి అభివృద్ధిపై చర్చించేవారు. ఇటీవల ఒక్కసారిగా ఆనం రాంనారాయణరెడ్డి బహిర్గతమయ్యారు. సంక్షేమ పథకాలు పార్టీని గెలిపించలేవని, అభివృద్ధే ధీటుగా ఉంటుందని జగన్ తెలుసుకోలేకపోయాడంటూ విమర్శలను బహిరంగంగానే చేయడం ప్రారంభించారు. దీంతో ఆనంకు చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. మరింత రెచ్చిపోయిన ఆనం మార్చి నెలలో తన భవిష్యత్ రాజకీయాలను ప్రకటిస్తామని చెప్పడంతో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి అన్న కొడుకు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని నియోజకవర్గ పగ్గాలిచ్చారు. దీంతో ఆనం ఒక్కసారిగా మండిపడ్డారు. 'పొమ్మనలేక పొగబెట్టడం అంటే ఇదే' అంటూ నెల్లూరులో రూరల్ ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి అసంతృప్తిని వెళ్లగక్కారు. ప్రస్తుతం ఆనం రాంనారాయణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి ఒక్కటయ్యారు. ఈ నేపథ్యంలోనే నేదురుమల్లి వర్గీయులు ఆనం కటౌట్లను తగలబెట్టారు. 'రండి తేల్చుకుందాం' అంటూ సవాల్, ప్రతిసవాల్ విసురుకుంటూ ఉన్నారు. ఇదిలా ఉండగా మంత్రులు ఆర్‌కె రోజా, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మధ్య 'పగ' అలానే ఉంది. తాజాగా లలితా జ్యూయలర్ షోరూం ప్రారంభోత్సవానికి పెద్దిరెడ్డి వెళ్లిన తరువాత ఆర్‌కె రోజా రావడం గమనార్హం. ప్రతి ప్రారంభోత్సవంలోనూ ప్రోటోకాల్ ప్రకారం ఇద్దరూ రావాల్సి ఉండగా ఒకరు వెళ్లిన తరువాత మరొకరు వస్తుండటం గమనార్హం. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో ముఠా కుమ్ములాటలు ఈ విధంగా ఉండగా, తాజాగా టిడిపి యువనేత నారా లోకేష్ 'నెల్లూరు నుంచే జగన్ పతనం మొదలయ్యింది' అని విమర్శించడం గమనార్హం.

ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ పునఃప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా భార్యాభర్తల సమస్యలను పరిష్కరించడమే కుటుంబ సలహా కేంద్రం ముఖ్య ఉద్దేశ్యమని అనంతపురం రేంజి డిఐజి ఎం.రవిప్రకాష్ అన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం తిరుపతి బాలాజీ కాలనీ పోలీసు క్వార్టర్స్ భవనంలో ఏర్పాటు చేశామన్నారు. దిశ పోలీసు, శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఉమ్మడి సలహా కేంద్రమని తెలిపారు. బాలాజీ కాలనీ పోలీసు క్వార్టర్స్ భవనంలో కుటుంబ సలహా కేంద్రాన్ని డిఐజి రవిప్రకాష్, జిల్లా ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డిలు పూజలు చసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. డిఐజి మాట్లాడుతూ భారతీయ సంప్రదాయం ప్రకారం దేశంలో కుటుంబ వ్యవస్థ చాలా గొప్పదని, ఆ గొప్పతనాన్ని గురించి ఇరువురి కుటుంబ సభ్యులకు వివరిస్తూ వారిని తిరిగి నిజ జీవితంలో కలిపే సిద్ధాంతం ఆధారంగా ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. కుటుంబంలో భార్యాభర్తల మధ్య చిన్న చిన్న గొడవలతో ప్రారంభమై, అది మనస్పర్ధలతో విడాకుల వరకు వెళుతున్నాయన్నారు. సరైన సలహాలు లేక, కౌన్సిలింగ్ ఇచ్చేవారు లేక జీవితాలు అంధకారం అవుతున్నాయన్నారు. ఈ కేంద్రానికి ప్రాముఖ్యత ఇస్తూ ఈ కమిటీలో పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం నుంచి ఇద్దరు శాశ్వత అధ్యాపకులు, రాస్ ఎన్జీవో, లాయర్, సేవాదళ్ అనే లోక్ అదాలత్‌నుంచి సభ్యులు, వైద్యులు, మానసిక వైద్యులు, అడ్వకేట్లు నిపుణులైన సభ్యులుగా ఉంటారన్నారు. దిశ పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల్లో 80 శాతం నుంచి 90 శాతం వరకూ సత్వరమే రాజీ చేసి పరిష్కరిస్తున్నారన్నారు. మొండికేసుల విషయంలో మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదవుతుందని తెలిపారు. వారంలో అన్ని రోజులూ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు అడ్మిన్, కులశేఖర్ శాంతిభద్రత, విమలకుమారి క్రైం, సెబ్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్ తనిఖీ

స్పెషల్ బ్రాంచి అండే జిల్లా పోలీసు శాఖకు కళ్లు, చెవులు లాంటిదని డిఐజి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా స్పెషల్ బ్రాంచి, డిస్ట్రిక్ట్ క్రైం రికార్డ్ బ్యూరోలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. స్పెషల్ బ్రాంచ్ పోలీస్ శాఖ అతి ముఖ్యమైన సమాచార వ్యవస్థ. జిల్లాలో జరిగే అనుకోని బంద్ లు, ధర్నాలు, రాస్తారోకోలు, పాస్పోర్ట్ వెరిఫికేషన్, అసాంఘిక కార్యకలాపాలు, రాజకీయపరమైన అంశాలపై ముందస్తు సమాచారం సేకరించి శాంతి భద్రతల పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషించాలన్నారు. ఎన్నికలు రాబోతున్న సందర్భంలో బాగా కష్టపడి పనిచేసి ఎస్పికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటరావు పరిపాలన, ఏవో కిషోర్ కుమార్ ఎస్బి డిఎస్పి సురేందర్ రెడ్డి, సీఐలు రామకష్ణ చారి, శ్రీనివాసులు, డి.సి.ఆర్.బి. సిఐ చంద్రశేఖర్ పిళ్ళై పాల్గొన్నారు.

ఐసర్ డైరెక్టర్ కెఎన్.గణేష్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

భారతదేశంలో సైన్స్ పరిశోధనలపై విస్తతంగా సేవలు అందిస్తున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్(ఐసర్) డైరెక్టర్ కెఎన్ గణేష్‌ను శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్యం అరవింద్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ పరిశోధనలను బాహ్య ప్రపంచానికి తెలపడానికి శక్తివంచన లేకుండా ఐసర్ డైరెక్టర్ గణేష్ పని చేస్తున్నారన్నారు. ఇంతటి గొప్ప వ్యక్తిని భారత ప్రభుత్వం పద్మశ్రీ తో సత్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కళాశాల సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా రాబోవు రోజుల్లో ప్రజలకు ముందస్తు సమాచారాలు తెలియడానికి సైన్స్ పరిశోధనలు ఎంతగానో ఉపకరిస్తాయని, ఈ విషయంలో ఐసర్ డైరెక్టర్ గణేష్ ఎంతో ముందు చూపుతో ఆలోచిస్తారని అన్నారు. ఐసర్ డైరెక్టర్, పద్మశ్రీ పురస్కార గ్రహీత కెఎన్. గణేష్ మాట్లాడుతూ ఐసర్ లాంటి కేంద్ర విద్యాసంస్థ ఈ ప్రాంతంలో నెలకొల్పడానికి శ్రీరామ కళాశాల యాజమాన్యం ఎంతగానో సహాయ సహకారాలు అందించిందని, శ్రీరామ కళాశాలలో జరిగే పరిశోధనలకు తప్పకుండా సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఐసర్ రిజిస్ట్రార్ డాక్టర్ సిపి. మోహన్ కుమార్ పాల్గొన్నారు.

టిటిడి వైఖరి మారాలి : సిఐటియు

తిరుపతి టౌన్ : అలిపిరి పాదాల మండపం వద్ద ఏళ్ల తరబడి భక్తులకు పసుపు, కుంకుమ విక్రయిస్తూ జీవనం గడుపుతున్న చిరువ్యాపారుల పొట్టగొట్టి, వైఎస్ఆర్‌సిపి పెద్దల ప్రోద్బలంతో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు గిరిజన సంఘం కోటా కింద కాల్వ పోరంబోకు స్థలంలో షాపు నిర్మించుకోడానికి టిటిడి అనుమతి ఇచ్చిందని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ విమర్శించారు. ఈ విషయమై గతంలోనే అలిపిరి హాకర్స్ హైకోర్టును ఆశ్రయించగా కోర్టు చిరువ్యాపారులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వరదనీరు ప్రవహించే కాల్వ, దాన్ని ఆనుకునే ప్రమాదకరమైన ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నా లెక్కచేయకుండా షాపు నిర్మిస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. టిటిడి నిర్ణయం వల్ల 200 మంది ఉపాధి కోల్పోయే అవకాశం ఉందన్నారు. ప్రైవేట్ వ్యక్తులు ఇచ్చే ఆరువేలతోనే టిటిడి బతుకుతుందా? అని ప్రశ్నించారు. ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న షాప్ ఆర్డరును వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.బుజ్జి, జయంతి, అమ్ములమ్మ, వాణి, కల్పన, రుక్మమ్మ పాల్గొన్నారు.

నేడు నూతన సచివాలయ భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మంగళం పరిధిలోని రణధీరపురం గ్రామపంచాయతీ, మంగళం గ్రామపంచాయతీలలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలను ఆదివారం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సచివాలయ భవనాలను ప్రారంభించనున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడానికి దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని రణధీరపురం గ్రామపంచాయతీ, మంగళం గ్రామపంచాయతీ ఇన్చార్జులు పీఎం లక్ష్మీనారాయణ, చిలమంద హరికష్ణ తెలిపారు.

పకడ్బందీగా బిఒపి సర్వే చేయాలి

తిరుపతి టౌన్ : ముఖ ఆధారిత హాజరు అమలులో భాగంగా ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో ఉద్యోగులు అందరూ సత్వరమే నమోదు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. సోమవారం నుంచి క్షేత్రస్థాయిలో వెల్ఫేర్ అసిస్టెంట్లు పకడ్బందీగా బిఒపి చేపట్టాలని ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో కలిసి తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలతో కలిసి పలు అంశాలపై సమీక్షించారు. ముఖ ఆధారిత హాజరు అన్ని శాఖల్లో తప్పక అమలు చేయాలన్నారు. ఈ సమీక్షలో పీడీలు జ్యోతి, రాధమ్మ, డిఎల్‌డిఒ సుశీలదేవి, మత్స్యశాఖ అధికారి చాంద్‌బాష, డిపిఒ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లను అరికట్టాలి : సిఐటియు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగోట్లను అరికట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు అన్నారు. పుత్తూరు సిఐటియు కార్యాలయంలో ప్రజాసంఘాల సమావేశం భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమ ఓట్లను అరికట్టాలన్నారు. డబుల్ ఎంట్రీ ఉన్న ఓట్లను ఇప్పటికే అనేకసార్లు ఎన్నికల కమిషనర్‌కు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఉద్యోగ కార్మిక హక్కుల కోసం పోరాడే అభ్యర్థులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, బాబురెడ్డిలను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.వెంకటేష్, మహేష్, లక్ష్మణ్‌మూర్తి, వెంకటేష్, యాసిన్‌బాష, పురుషోత్తం, నరసింహులు పాల్గొన్నారు.

నేడు కూపుచంద్రపేట ఉత్సవం

తిరుపతి సిటీ : శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలోని స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఫిబ్రవరి 6వ తేదీన కూపుచంద్రపేట గ్రామానికి ఊరేగింపుగా తీసుకెళ్లనున్నారు. సీతాలక్ష్మణ సమేత కోదండరామ స్వామివారి ఉత్సవమూర్తులు ఉదయం 5 గంటలకు ఆలయం నుండి ఊరేగింపుగా బయల్దేరి తిరుపతికి 8 కిలోమీటర్ల దూరంలో గల కూపుచంద్ర పేటకు ఉదయం 10 గంటలకు చేరుకుంటారు. అనంతరం స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు ఊంజల్ సేవ, సాయంత్రం 5 గంటలకు గ్రామోత్సవం నిర్వహించి, తిరిగి ఆలయానికి చేరుకుంటారు. ప్రతి సంవత్సరం మాఘమాసం పౌర్ణమి సందర్భంగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఉదయం, సాయంత్రం జరిగే స్వామివారి ఊరేగింపులో టిటిడి హిందూధర్మ ప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.

తిరుమల లడ్డుకు 307ఏళ్లు

ప్రజాశక్తి - తిరుమల

ఏడాది చివరికి యంత్రం 'లడ్డు'

తిరుమల లడ్డుకు 307 ఏళ్ల చరిత్ర ఉంది. ఎంతో రుచికరమైన లడ్డును కోట్లాదిమంది భక్తులు స్వీకరిస్తూ ఉంటారు. తిరుమల లడ్డుకు వచ్చే రుచి మరెక్కడా ఉండదు. తిరుమల లడ్డు అన్ని రకాల ప్రత్యేకమైనది. దశాబ్దాల కాలంగా ఒకే రుచితో ఎక్కడ రాజీ పడకుండా ఈ లడ్డు తయారీ జరుగుతూ ఉంది. భారీగా పెరుగుతున్న భక్తులకు లడ్డు ప్రసాదాలు అందించడంలోనూ టిటిడి తన వంతు ప్రయత్నాలు చేస్తోంది. పోటు కార్మికులే ఈ లడ్డూలను తయారు చేసేవారు. ఇదే సమయంలో అనూహ్యంగా పెరుగుతున్న భక్తుల రద్దీ లడ్డు ప్రసాదం డిమాండ్ నేపథ్యంలో ఇప్పుడు టిటిడి మరో కీలక నిర్ణయం తీసుకుంది. పెరుగుతున్న తిరుమల లడ్డు ప్రసాదం కోసం టీటీడీ కొత్త నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం అత్యాధునిక యంత్రాల వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. తిరుమలలో లడ్డుల తయారీ కోసం డిసెంబర్ నాటికి 50 కోట్లతో కొత్త వ్యవస్థ ప్రారంభిస్తున్నట్లు టిటిడి ఈవో ధర్మారెడ్డి తెలిపారు. ఈ యంత్రాలు వాడుకలోకి వస్తే బూందీ తయారీకి స్టవ్ ల అవసరం ఉండదని వెల్లడించారు. రోజుకు ఆరు లక్షల వరకు లడ్డులు తయారు చేసే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ యంత్రాలను జర్మనీ, ఆస్ట్రేలియా నుంచి తెప్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. అవసరమైన అన్ని పదార్థాలు వేస్తే ఆ యంత్రమే లడ్డు తయారు చేస్తుందని ఈవో వెల్లడించారు. పెరుగుతున్న భక్తులకు తగినంత స్థాయిలో లడ్డూలు వేగంగా సిద్ధం చేయడానికి అవకాశం ఉంటుందని చెబుతున్నారు. నాణ్యత విషయంలో ఏమాత్రం తేడా ఉండదని చెబుతున్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న రోజుల్లో కూడా తిరుమలకు వచ్చే భక్తులకు లడ్డూ ప్రసాదం అందుబాటులో తెచ్చేందుకు వీలుగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

బలిజభవన్‌ను పరిరక్షించాలి

తిరుపతి టౌన్ : తిరుపతి నరసింహతీర్థం రోడ్డులోని బలిజభవన్‌ను పరిరక్షించాలని బలిజ జెఎసి అధ్యక్షులు నీలం బాలాజీ, కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ అద్వర్యంలో కలెక్టర్ వెంకటరమణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభదశలో ఆగిపోయిందని, కబ్జాదారులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అసాంఘికశక్తులకు అనువుగా ఉన్న ఈ ప్రాంతాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరుణానిధి, ఆళ్వారు మురళి, బెల్లంకొండ సురేష్, రాజురాయల్, మోహన్ పాల్గొన్నారు.

క్యాన్సర్ పేషంట్ల ప్రాణాలు కాపాడటమే లక్ష్యం : కలెక్టర్

పజాశక్తి - తిరుపతి సిటి

క్యాన్సర్ పేషంట్లను గుర్తించి, వారి ప్రాణాలను కాపాడటమే లక్ష్యమని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ప్రతి రెండువేల జనాభాకు కనీసం ముగ్గురు వైద్య సిబ్బంది సచివాలయ వ్యవస్థలో ఉన్నారని, క్యాన్సర్ పేషంట్ల గుర్తింపై వీరికి శిక్షణ ఇవ్వనున్నామని, మొదటిస్టేజిలోనే గుర్తించి చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్విమ్స్ నిర్వహించిన పలు కార్యక్రమాల్లో తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, టిటిడి జెఇఒ సదా భార్గవి, వేదిక్ యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, స్విమ్స్ సంచాలకులు బి.వెంగమ్మ పాల్గొన్నారు.స్విమ్స్ స్వాగత ద్వారం వద్ద గల వైఎస్ఆర్ విగ్రహం నుంచి మహతి వరకు జెండా ఊపి క్యాన్సర్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ కేర్ ట్రాకర్ యాప్‌ను ప్రారంభించి, మహతి ఆడిటోరియంలో అవగాహనా సదస్సు నిర్వహించారు.

తిరుపతి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దాదాపు జనాభాలో 10 శాతం మందికి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని సర్వేలు చెబుతున్నాయని , ఆ లెక్కన మన జిల్లాలో 25 లక్షల జనాభా వుంటే 2 లక్షల 50 వేలని, అందులో 40 వయస్సు పైబడ్డ వారు లక్ష యాభై వేలు వుంటారని అనుకున్నా, పూర్తి స్థాయిలో జాబితా సిద్ధం చేయడానికి గ్రామస్థాయి నుండే ప్రారంభించడం జరుగుతున్నదని అన్నారు. చాలా ఖర్చు తో కూడుకున్న వైద్యమని, మొదటి స్టేజ్ లో గుర్తించడానికి ప్రణాలికలు సిద్ధంచేసి వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నామని అన్నారు. ఇప్పటికే స్క్రీనింగ్ కోసం స్విమ్స్ , స్వికార్ టాటా ఆసుపత్రులకు పింక్ బస్సులు వున్నాయని, టిటిడి వారిని మరొక వాహనం కోరనున్నామని అన్నారు. ఎక్కువగా కేసులు నమోదు అయిన మండలాలు, గ్రామాలను హాట్ స్పాట్ ల గుర్తించి త్వరితగతిన చర్యలు చేపట్టనున్నామని తెలిపారు.

క్యాంపస్ : శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలోని మానవ హక్కులు, సామాజిక అభివద్ధి విభాగం , పాపులేషన్ స్టడీస్ అండ్ సోషల్ వర్క్ విభాగం, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, సోషియాలజీ విభాగం, ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమం, ర్యాలీ మాజీ ప్రిన్సిపాల్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ ప్రొఫెసర్ బివి మురళీధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కెవి సునీల్ కుమార్, కోదండరామిరెడ్డి, పార్థసారథి, శివప్ప, జి. రంజిత్ కుమార్, బి. వెంకటయ్య, ఎం. శ్రీధర్, వెంకటరమణ, మల్లికార్జున పాల్గొన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయం లో మహిళా అధ్యయన కేంద్రంలోని రీసెర్చి అసోసియేట్ డాక్టర్ కోనప్రభ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

శ్రీకాళహస్తి :క్యాన్సర్ ని ప్రాథమికంగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయొచ్చని డిబీఆర్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మధు కష్ణారెడ్డి తెలిపారు. డీబీఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు 600 మంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొని క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కల్పించారు. డీఎస్పీ విశ్వనాధ్, డాక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్టేప్స్ సంస్థ శ్రీకాళహస్తి ఫథకసంచాలకులు డాక్టర్ ప్రమీలమ్మ శనివారం తొట్టంబేడు మండలం చెంచులక్ష్మి కాలని లోని ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన తెలియజేశారు. అనంతరం కాలనీలోని ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, రమేష్, గాయత్రి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లు : ప్రతి ఒక్కరూ క్యాన్సర్ మహమ్మారిపై అవగాహన పెంచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ శశికళ అన్నారు. భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల కణాలు చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది కణ సమూహాలను ఏర్పరుస్తాయన్నారు. ఈ కణ సమూహాలను 'కంతి (ట్యూమర్) అంటారు. క్యాన్సర్ గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని అంకాలజీ అంటారు. ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, సిహెచ్ఒ శేషకుమారి, సూపర్‌వైజర్ సుబ్రమణ్యం, వసంతకుమారి పాల్గొన్నారు.

నిరుపేదల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

ప్రజాశక్తి-దొరవారిసత్రం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి గ్రామాల్లో మంచి స్పందన వస్తోందని.. నిరుపేదల అభివృద్ధే ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యమని.. సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు. శనివారం దొరవారిసత్రం మండల పరిధిలోని తల్లంపాడు సచివాలయం పరిధిలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహిళలు కర్పూర హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేసిన అభివద్ధి పథకాలే దీవెనలు అన్నారు. గ్రామాల్లో ప్రజలు కార్యక్రమానికి బ్రహ్మరథం పడుతున్నారంటే ముఖ్యమంత్రి అమలు చేసిన అభివద్ధి పథకాలేనని తెలిపారు. అనంతరం గ్రామంలోని గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన అభివద్ధి పథకాల గురించి తెలియజేశారు. అర్హులైన ప్రతిఒక్కరికి పథకాలు అందుతున్నాయా.. లేదా అని పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేసిన అభివద్ధి పథకాల కరపత్రాలను ఇంటింటికి అందించారు. పేదలు ఉన్నత స్థాయికి ఎదగాలంటే జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని ఆకాంక్షించారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఆశీర్వదించి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట చెంగాలమ్మ ట్రస్టు బోర్డ్ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, దొరవారిసత్రం మండలం వైసీపీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ ఛైర్మన్ రమేష్, మండల నాయకులు మునస్వామినాయుడు, తిరుపాల్, తహశీల్దారు గోపిరెడ్డి, ఎంపీడీవో సింగయ్య, ఏపీఎం పద్మావతి, ఏపీవో విజయభాస్కర్, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా పరాశరేశ్వరస్వామి ఆలయ మహాకుంభాభిషేకం

ప్రజాశక్తి-తిరుచానూరు: యోగిమల్లవరంలో అతి పురాతమైన శ్రీకామాక్షీ సమేత పరాశరేశ్వరస్వామి ఆలయంలో పది రోజులపాటు జరుగుతున్న మహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా నాలుగో రోజు గణపతి పూజ ఘనంగా నిర్వహించారు. అష్టలక్ష్మీ హోమం నిర్వహించి లక్ష్మీదేవి ఆరాధన చేశారు. పరాశరేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేసి ఉత్సవాలను ఘనంగా చేపడుతున్నారు. తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి సతీమణి మధురెడ్డి విలువైన బంగారు ఆభరణాలను కానుకగా అందజేశారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ప్రముఖ డాక్టర్ కష్ణప్రశాంతి, డాక్టర్ హరినాథ్‌రెడ్డి దంపతులు దీప స్తంభాలను కానుకగా అందించారు. అర్చకులు మూర్తి గురుకుల్ వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శేఖర్‌రెడ్డి, వార్డు మెంబర్ చంద్రారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతిక రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ : విద్యార్థులు సాంకేతిక రంగాల్లో రాణించాలని ప్రజా ప్రగతి ట్రస్టు కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం మండలంలోని చల్లమాంబాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9 తరగతి విద్యార్థులకు ప్రజాప్రగతి ట్రస్టు, తిరుపతికి చెందిన ఐఐఎస్ఈఆర్ సంస్థ ఆధ్వర్యంలో సైన్స్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతికి చెందిన సైన్స్ ఉపాధ్యాయులు డాక్టర్ హర్షిని చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించాలని.. సైన్స్ ప్రయోగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిట్టిబాబు, నాగలక్ష్మి, యోగరాజ్, ప్రజా ప్రగతి ట్రస్టు సభ్యులు, ఎస్‌వీ సుస్మిత, రాజారావు, ఓంకార్, దేవేంద్ర పాల్గొన్నారు.

ఐసీఐసీఐ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి -గూడూరు : నిమ్మ, పాడి రైతులకు ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలో చేస్తున్న పలు సేవలు ఎంతో అభినందనీయమని గూడూరు ఎంపీడీవో వేంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం గూడూరు మండల పరిధిలోని నెల్లటూరు గ్రామంలోని సచివాలయంలో ఐసీఐసీఐ ఫౌండేషన్, ఇండియా విజన్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్త సహకారంతో నిమ్మ, పాడి రైతులకు ఉచితంగా కంటి వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి కోటయ్య. దయాకర్, చిన్నయ్య, వెటర్నరీ అసిస్టెంట్ సురేష్, అంగన్వాడీ టీచర్ శోభారాణి, ఐశ్వర్య, అనిషా, ఫెసిలిటేటర్లు మస్తానమ్మ, మస్తానయ్య, గోపాల్, నిమ్మ, పాడి రైతులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈనెల 15 నుంచి నుంచి 25వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను తిలకించేందుకు రావాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శనివారం ఆలయ పాలకమండలి ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు ఆహ్వానించారు. అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి ఆహ్వాన పత్రికలు అందజేసి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. అనంతరం వారిరువురిని శేష వస్త్రాలతో సత్కరించి ముక్కంటి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు. పాలక మండలి సభ్యులు మున్నా రాయల్, జయశ్యామ్, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-తొట్టంబేడు: మండల కేంద్రంలోని తొట్టంబేడు సచివాలయం -1 లో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొట్టంబేడు పంచాయతీ సర్పంచ్ సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి హంస ప్రకాష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మండల ప్రజల సౌకర్యార్థం సచివాలయాల్లో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సహకారంతో ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రంలోనే ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మండలంలోని ప్రజలు సచివాలయానికి వచ్చి ఆధార్ సేవలను పొందాలని కోరారు .

అందని పారిశుధ్య కార్మికుల జీతాలు

ప్రజాశక్తి-సత్యవేడు రూరల్: సత్యవేడు ప్రభుత్వాసుపత్రిలోని పారిశుధ్య కార్మికులకు 6 నెలలుగా జీతాలు అందడం లేదని.. వెంటనే అదేలా చర్యలు తీసుకోవాలని శనివారం మెడికల్ ఆఫీసర్ రమేష్‌ను కోరారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కోసం పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ హరిప్రసాద్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వానికి అంతిమయాత్ర ఆరంభం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నారా లోకేష్ పాదయాత్రతో జగన్ ప్రభుత్వానికి అంతిమయాత్ర ఆరంభమైందని.. చిత్తూరు పార్లమెంటరీ టీడీపీ బీసీసెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి పేర్కొన్నారు. యువగళంలో భాగంగా పూతలపట్టు నియోజకవర్గం వజ్రాలపల్లిలో వివిధ బీసీ కుల సంఘాల సమావేశంలో ముఖ్యఅతిథిగా నారా లోకేష్ పాల్గొన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఆయ్యాక పంచాయతీ నిధులను స్వాహా చేసి పంచాయతీ సర్పంచులకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. అనంతరం వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి నారా లోకేష్‌ని కలిసి వినతిపత్రాన్ని అందించారు.

'వారిది అప్పుల పాలన.. మేమొస్తే సుపరిపాలన'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అప్పుల పాలన చేస్తూ.. ప్రజలపై పన్నుల భారం మోపుతోందని, తామొస్తే సుపరిపాలనందిస్తామని టీడీపీ పట్టణాధ్యక్షుడు గెడిపూడి విజయ్ కుమార్‌నాయుడు అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు పట్టణంలోని 26వ వార్డులో పర్యటించారు. ఆ వార్డు బాధ్యులు కిట్టు, మురాజ్ ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి ప్రజల సాధక బాధలు తెలుసుకున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మారిందని, ప్రజలపై మోయలేని భారాలు మోపిందని విజయ్ కుమార్ నాయుడు మండిపడ్డారు. రాష్ట్రానికి పూర్వ వైభవం తిరిగి రావాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. కంఠా రమేష్, ప్రసాద్ రావు, గోపి, ఉమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటికీ తెలుగుదేశం' జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-గూడూరు: టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గూడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం'తోపాటు 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాలను విజయవంతం చేయాలని టీడీపీ పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ సంయుకంగా కోరారు. శనివారం గూడూరులో సమావేవమయ్యారు. పాదయాత్రగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి ఫిబ్రవరి 6 నుంచి మార్చి 4 వరకు గూడూరు 2వ పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందిరానగర్ నుంచి 6న ఉదయం 8.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో గూడూరు పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు పల్లి కోటేశ్వరరావు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ అసనాపురం వెంకటేష్, పట్టణ నాయకులు, అరుణ్, యువత బాబు, చక్రవర్తి చంద్ర, రామయ్య, వినయ్ , లల్లు ప్రసాద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిగా హెలెన్

ప్రజాశక్తి-సత్యవేడు రూరల్ : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిగా డాక్టర్ హెలెన్ నియమితులయ్యారు. శనివారం ఆమె స్వగహంలో సత్యవేడుకు చెందిన నాయకులు పరమశివమ్(బాషా) మాజీ ఎమ్మెల్యే హేమలతను, నూతనంగా నియమితులైన హెలెన్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ హెలెన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులను ప్రతిఒక్కరినీ కలుపుకొని ప్రజల సమస్యలపై పోరాటం చేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీఎఫ్ఆర్ఎస్ విధానం నిలుపుదల చేయాలి

ప్రజాశక్తి -గూడూరు: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లో నూతనంగా తలపెట్టిన ఏపీఎఫ్ఆర్ఎస్ విధానం నిలుపుదల చేయాలని.. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులకు నూతనంగా తలపెట్టిన విధానంతో అయోమయ పరిస్థితి నెలకొందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) నాయకులు వాపోయారు. శనివారం వారు మాట్లాడుతూ అధికారులు పాత పద్ధతినే కొనసాగించాలని, లేనిపక్షంలో పారిశుద్ధ్య కార్మికులు నెలవారి జీతాలు కోల్పోయే పరిస్థితి ఉందని తెలిపారు. అనంతరం గూడూరు మున్సిపల్ కమిషనర్ సాయినాథ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా మున్సిపల్ సంఘం కార్యదర్శి గోపీనాథ్, గూడూరు పట్టణ కార్యదర్శి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు శివకుమార్, తిరుపతి జిల్లా ఆటో కార్మిక సంఘం నాయకులు రమణయ్య, కె.వి.పి.ఎస్. ఎస్.సురేష్, వాసుదేవ్, శాంతివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరులోని శ్రీకష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ శ్యామసుందరరావు ఆధ్వర్యంలో గమళ్లపాలెంలోని ఓం సాయి రాం వసతి గహంలోని నిరాశ్రయలకు శనివారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మహేశ్వరి, కల్యాణి పాల్గొన్నారు.

నూతన యాదవ సంఘం ఎంపిక

ప్రజాశక్తి-బాలాయపల్లి: నూతన యాదవ సంఘం కమిటీ ఏర్పాటు శనివారం మండల కేంద్రంలో నియమించారు. నూతన కమిటీలో యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా బోలిగేళ్ల పెంచలయ్య యాదవ్‌ను ఎంపిక చేశారు. యాదవ యువత రాష్ట్ర కార్యదర్శి సిసింద్రీ యాదవ్ ఆధ్వర్యంలో కమిటీ నివేదిక సమావేశం జరిగింది. కార్యక్రమంలో శ్రావణ్ కుమార్ యాదవ్, చెంచయ్యయాదవ్, వెంకటాద్రి యాదవ్, నాగార్జునయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బాలాయపల్లి: వీఆర్‌ఏ మతి రెవెన్యూ శాఖకు తీరనిలోటని తహశీల్దారు అజ్మీత్తుల్లఖాన్ పేర్కొన్నారు. శనివారం నాగమ్మ అంత్యక్రియలకు రూ.10 వేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె రెవెన్యూ శాఖకు ఎనలేని సేవలు అందించారని తెలిపారు. బాధ్యతగా తమ విధులు నిర్వహించే వారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉరుసు ఉత్సవ కరపత్రాల ఆవిష్కరణ



ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట మిరియాల బాబా గౌసియా ఆశ్రమం 64 వార్షిక గంధ మహోత్సవ ఉరుసు కరపత్రాన్ని శనివారం ఆశ్రమ పీఠాధిపతి, గౌసియా ఆశ్రమం చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ, ఆశ్రమ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీలు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు రెహమాన్ షరీఫ్, అసోసియేషన్ సభ్యులు ఆశ్రమ శిష్య బందం సమక్షంలో దివ్యమైన ఖురాన్ ఫాతెహా కార్యక్రమంతో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీ ఎస్ఎంబీ తిరుపతి జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా, సత్తార్ ఖాదరీ, ప్యారే జాన్, మేస్త్రి కాలేషా పాల్గొన్నారు.

గృహ సారథులు.. వైసీపీకి వారధులు

ప్రజాశక్తి-పిచ్చాటూరు: గృహసారథులు.. వైసీపీకి వారధులని.. రాబోయే ఎన్నికలను గుర్తించి ఇప్పటినుంచే పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో మండలంలోని సచివాలయ కన్వీనర్లు, గహసారథులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో అందిస్తున్నామని.. గ్రామాల్లో మెరుగైన విద్య, వైద్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. దీనికితోడు నవరత్నాలు రైతు భరోసా, అమ్మ ఒడి, చేయూత, వాహన మిత్ర, ఆరోగ్యశ్రీ మొదలగు పథకాలను అందిస్తూ ప్రతి ఇంటికీ న్యాయం చేస్తున్నారని తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు ప్రజల్లోనే ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ హెచ్.రేఖ, పార్టీ అధ్యక్షుడు హరిచంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్‌నాయుడు, విద్యార్థి రాష్ట్ర కార్యదర్శి గజేంద్ర, పాల పద్మనాభం, సచివాలయం మండల అధ్యక్షుడు తొప్పయ్య, సర్పంచ్ కేజీ రోస్‌రెడ్డి, మోహన్, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : సచివాలయం కన్వీనర్లు, గహసారథులు, వాలంటీర్లు జగనన్న సైన్యంగా పనిచేయాలని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి రోజా అన్నారు. నగరిలోని మంత్రి కార్యాలయ ఆవరణలో శనివారం జరిగిన పుత్తూరు మున్సిపాలిటీలోని సచివాలయం కన్వీనర్లు, గహ సారథుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల అభివద్ధికి కృషి చేస్తున్నారని.. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నియమించబడిన కన్వీనర్లు, గహ సారథులు 2 రోజుల వ్యవధిలో అన్ని కుటుంబాలను కలవాలన్నారు. సమావేశంలో పుత్తూరు మున్సిపాలిటీ ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్లు జయప్రకాష్, శంకర్, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ ఛైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిలో అవినీతి జరిగితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-పెళ్లకూరు: ఉపాధిలో అవినీతి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని పీడీ శ్రీనివాస ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయం ఎదుట ఉపాధి హామీ బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ కూలీలకు గిట్టుబాటు అయ్యేలా పనులు చేయించాలని.. రెండుసార్లు యాప్‌లో కూలీల వివరాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఉపాధి పనుల్లో ఎలాంటి అవినీతికి తావులేకుండా సిబ్బంది పనిచేయాలని.. అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పించాలన్నారు. 24 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు చేపట్టాలని.. కూలీలకు బిల్లులు అందించడంలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం తనిఖీ బృందం పంచాయతీల వారీగా తనిఖీ వివరాలను చదివి వినిపించారు. జరిగిన అవినీతిపై పీడీ మట్లాడుతూ రికార్డులు సక్రమంగా లేకపోవడం దారుణమని.. అవినీతికి పాల్పడిన వారు వెంటనే రికవరీ చేయాలని సూచించారు. రెండు వారాలలోపు పూర్తి వివరాలతో పూర్తిస్థాయి రికార్డులతో జిల్లా కార్యాలయానికి రావాలని.. లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి భాగ్యలక్ష్మి, డీఈవో ప్రభావతి, ఎంపీపీ పోలం రెడ్డి శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ ప్రిస్కిల్లా, ఏపీవో ఉదయానందం, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కావమ్మ, మారయ్యల ఉత్సవాలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: స్థానిక కార్వేటినగరం రోడ్డులోని కావమ్మ మారయ్య తిరణాలలో శనివారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పాల్గొన్నారు. ఆలయంలో అగ్నిగుండ ప్రవేశ మహోత్సవం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మధుబాబు, ఉమామహేశ్వర్, సత్య, కౌన్సిలర్లు రాధా, భానుమతి, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

సహ పరిశోధనా సంచాలకులుగా రమణ

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని ప్రాంతీయ వ్యవసాయశోధనా స్థానం సహ పరిశోధనా సంచాలకులుగా డా.సి.రమణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డా.పి.రాజశేఖర్ ఏరువాక కేంద్రం ప్రకాశం జిల్లాకు ప్రధాన శాస్త్రవేత్తగా బదిలీ అయ్యారు. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ శోధనా స్థానంలోనే వ్యవసాయ యాంత్రీకరణ విభాగంలో ప్రధాన శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డా.సి.రమణను పదోన్నతిపై వ్యవసాయ విశ్వవిద్యాలయం సహ పరిశోధనా సంచాలకులుగా నియమించగా ఆయన శనివారం భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాస్త్రవేత్తలు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు. అలాగే డా.పి.రాజశేఖర్ కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి శాస్త్రవేత్తలు, బోధనేతర సిబ్బంది వీడ్కోలు పలికారు. కార్యకమంలో వ్యవసాయశోధనా స్థానం సిబ్బంది, పాలిటెక్నిక్ సిబ్బంది పాల్గొన్నారు.

అందరి సహకారంతో పచ్చదనం

ప్రజాశక్తి-గూడూరు రూరల్: స్థానిక రెండో పట్టణ పరిధిలోని వీఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం గ్రీన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బాలకృష్ణరాజు మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగాల్లోనూ రాణించాలని.. క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని కోరారు. పచ్చదనం పరిశుభ్రతకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయులు శాంతకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్ పరిశోధనపై అవగాహన

ప్రజాశక్తి -తొట్టంబేడు: తొట్టంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో సైన్స్ పరిశోధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐసర్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ నుంచి హాజరైన రిసోర్స్ పర్సన్ డాక్టర్ హర్షిని చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సైన్స్‌పై అవగాహన కలిగించేందుకు తక్కువ ఖర్చుతో కూడిన పరికరంలో ఉపయోగించి వినూత్న ప్రయోగాలు విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యేటట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల సైన్స్ టీచర్లు ఆర్థర్ సుగుణమ్మ, రమణయ్య, సిద్దయ్య, వేణుగోపాల్, పద్మనాభం, వెంకటేష్, ఆశాలత, ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్లు సుబ్రహ్మణ్యం, సుస్మిత, దేవేంద్ర, సిబ్బంది రాజారావు, ఓంకార్, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో న్యాయమూర్తులు

ప్రజాశక్తి-తిరుమల: తిరుమల శ్రీవారిని పలువురు న్యాయమూర్తులు దర్శించుకున్నారు. శనివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి లు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

CHANGE OF NAME

I BAVULURU. CHANDRA SEKHARAIAH,S/O B.KATAIAH Resident of krishnapuram (vi&po) Renigunta,(mandal) AP,Hence forth be known as BAVULURU. CHANDRA SEKHARAIAH (NEW NAME) Instead of, BAVULURI. CHANDRA SEKHAR (oldname)